సూర్య
సేటి దినపత్రిక
www.suryaa.com
17 వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శుక్రవారం 21, జూన్ 2024 పేజీలు - 8



# సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

బీబీనగర్, మేజర్‌న్యూస్ ః మండలంలోని రామునిగ్లుతండా గ్రామ పరిధిలోని గన్యాగాని తండ నుండి కోక్యాగాని తండ వరకు సుమారు 500 అడుగుల వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎస్టీసెల్ నాయకులు బానోతు గోపి నాయక్ హైదరాబాద్‌లోని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోపి నాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వం చేయలేని అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వంలో పూర్తి స్థాయిలో జరుగుతాయని,ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి తను ఇచ్చిన వినతి పత్రానికి సానుకులంగా స్పందించారని త్వరలో నిధులు మంజూరు చేస్తామని తెలిపినట్లు ఆయన చెప్పారు.

# ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలి

## గంజాయి, పిడిఎస్ అక్రమ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్






నల్గొండ జిల్లా బ్యూరో

జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు, సిబ్బంది అందరు కలిసి సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి ఫిర్యాదుదారుని సమస్యను చట్ట పరిధిలో క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి బాధితులకు అండగా ఉంటూ సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటూ పోలీస్ శాఖ పైన ప్రజల్లో నమ్మకాన్ని భరోసాను కల్పించే విధంగా పని చేయాలని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, యస్బీడిఎస్పీ రమేష్, నల్లగొండ డిఎస్పీ శివరాంరెడ్డి, మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు, సైబర్ క్రైమ్ డిఎస్పీ లక్ష్మీ నారాయణ, సిఐలు, యస్ఐలు పాల్గొన్నారు.

# ధరణి ధరఖాస్తుల పరిష్కారంలో జాగ్రత్తగా ఉండాలి

## రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

నల్గొండ జిల్లా బ్యూరో



ధరణి ధరఖాస్తుల పరిష్కారంలో జాగ్రత్తగా ఉండాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ధరణి సమస్యలపై కలెక్టరేట్‌లోని వివిధ విభాగాల అధిపతులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ధరణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, మిస్సింగ్ సర్వే నెంబర్స్, పెండింగ్ మ్యూటేషన్, కోర్టు కేసులు, తదితర అంశాలపై వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, ఏ మాడ్యూల్ వచ్చినప్పుడు ఊ అంశాలను పరిశీలన చేయాలి అనే విషయాలతో రిమార్క్స్ తప్పులు లేకుండా రాయాలన్నారు. సమస్యలు ఎక్కడున్నాయో గుర్తించి చెక్ లిస్టులో పొందుపరచాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో కలెక్టరేట్‌లోని విభాగాల అధిపతులు సిబ్బంది పాల్గొన్నారు.

# 19 సంవత్సరాలలోపు వారందరికి నులిపురుగు నివారణ మాత్రలు అందించాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర

నల్గొండ జిల్లా బ్యూరో



19 సంవత్సరాలలోపు వారందరికి నులిపురుగు నివారణ మాత్రలు అందించాలి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర అన్నారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని గంధం వారి గూడెంలో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాలలో నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. నులి పురుగుల వల్ల పిల్లల్లో ఎదుగుదల ఉండదని 19 సంవత్సరాల లోపు వారందరికి నులి పురుగు నివారణ మందులు అందించాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, స్థానిక కౌన్సిలర్ జానయ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కళ్యాణ్ చక్రవర్తి, ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎల్ వేణుగోపాల్ రెడ్డి, ప్రోగ్రాం అధికారి అరుంధతి, జిల్లా మలేరియా అధికారి దుర్గయ్య, రాములబండ వైద్యాధికారి అబ్దుల్ జమీర్, ప్రిన్సిపల్ లలిత కుమారి, డిపిఓ సిహెచ్ ఉమా మహేశ్వరి, స్కూల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీకేజీలో బిజెపి నాయకుల హస్తం

- బిజెపి పాలిత రాష్ట్రాలలో పేపర్ లీకేజీ జరిగింది
- నీట్ పేపర్ లీకేజీ కుంభకోణంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి
- సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య




పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : నీట్ పరీక్ష కుంభకోణంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని శ్రీ సత్య ఫంక్షన్ హాల్ లో గురువారం జరుగుతున్న సిపిఐ(ఎం) జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీ మూలంగా 24 లక్షల కుటుంబాలు తీవ్ర ఆవేదనలో ఉన్నారన్నారు. తమ పిల్లల భవిష్యత్తు ఏమిటని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల రూపాయలు ఖర్చు పెట్టుకొని కోచింగులు తీసుకొని పరీక్షలు రాస్తే చివరి నిమిషంలో పేపర్ లీకేజీ, కుంభకోణాలు జరిగి విద్యార్థుల భవిష్యత్తు అంతా అంధకారం అయిందని ఆందోళన వ్యక్తం చేశారు. నీట్ పరీక్ష పత్రాలు బీహార్, గుజరాత్, హర్యాన రాష్ట్రాలలో లీక్ అయ్యాయని ఆరోపణలు వస్తున్నాయన్నారు. ముఖ్యంగా బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలలో పేపర్ లీకేజీ జరిగిందన్నారు. పేపర్ లీకేజీ లో బిజెపి నాయకుల పాత్ర ఉందని ఆరోపణలు రోజు రోజుకు పెరుగుతున్నాయి అన్నారు. బీహార్ పోలీసులు పరీక్ష పత్రాల లీకేజీకి సంబంధించి 16 మందిని అరెస్టు చేశారని అన్నారు. పేపర్ లీకేజీలో అవకతవకలు జరగనప్పుడు బీహార్ లో 16 మందిని ఎందుకు అరెస్టు చేశారో బిజెపి నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ పేపర్ లీకేజీ వెనక కోట్లాది రూపాయలు తారుమారు అయ్యాయని అన్నారు. గ్రేస్ మార్కులు ఉంటాయని ప్రభుత్వం ముందు చెప్పలేదని, మార్కులలో తేడాలు ఎందుకు ఉన్నాయని అడిగితే గ్రేస్ మార్కులు కలిపామని చెబుతున్నారని, ఎంట్రన్స్ టెస్టులలో ఎప్పుడు గ్రేస్ మార్కులు వినలేదని అన్నారు. పేపర్ లీకేజీ అవకతవకలపై కేంద్ర విద్యాశాఖ మంత్రి, దేశ ప్రధాని మోడీ నేటికీ నోరు విప్పలేదని విమర్శించారు. ఏడవ విడత ఎన్నికల సందర్భంగా తాను దేవదూతనని దేశాన్ని రక్షించేందుకు దేవుడు తనను పంపించాడని చెప్పిన మోడీకి పేపర్ లీకేజీ తెలవకపోవడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. ప్రధాని దేవదూత అయితే ఆయన పాలనలో పరీక్ష పత్రాలు లీక్ ఎందుకు అయ్యాయని ప్రశ్నించారు. ఇటీవల జరిగిన నెట్ పరీక్షలలో సైతం అవకతవకలు జరిగాయని మిగతా 2లో

# విద్యార్థులు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీని

### ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి





నూతనకల్, మేజర్‌న్యూస్ : జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ఒకటి నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలు, విద్యార్థులు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నాగార్జున ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి, మండల వైద్యాధికారి కీసర ఆశ్రిత, ఎంపీడీవో సునీత, ఎంపీఓ శశికళ, ఎంఈఓ రాములు నాయక్, నాగార్జున ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్,పిహెచ్ఎన్ తారమ్మ, జ్యోతి, రాంబాబు, రాజేశ్వరి, రేణుక, పుష్ప, సరిత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** ఆరోగ్యవంతమైన పిల్లలకోసం అల్బెండజోల్ టాబ్లెట్ వేయించాలని



చింతపల్లి ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్, నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్, చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు. చింతపల్లి మండలం గొడుకొండ్ల, మాల్ వీ.టి.నగర్, చింతపల్లి మండల కేంద్రములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, చింతపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మాత్రలు అల్బెండజోల్ మాత్రలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నులి పురుగుల నివారణ దినం సందర్భంగా నులి పురుగుల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. 1 సం" -19 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలందరికీ అల్బెండజోల్ టాబ్లెట్‌ను పాఠశాలలో కళాశాలలో, అంగన్వాడీ కేంద్రాల వద్ద తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యార్థిని విద్యార్థులకు ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, అధికంగా వర్షాలు కురిసిన కారణంగా పిల్లలకు అంటు వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని మందులు అందజేయాలని వైద్య సిబ్బందికి సూచించారు.కూడళ్లలో ఎక్కడ కూడా చెత్త చెదారం లేకుండా పారిశుద్ధ సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యం.పి.పి కొండూరు. భవాని పవన్ కుమార్, డాక్టర్. శ్రీదేవి, డాక్టర్. వంశీ, ఉపాధ్యాయులు పిఆర్టియు మండల అధ్యక్షుడు వోలి సుధీర్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**కొండమల్లేపల్లి :** మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘీన సంక్షేమ గురుకుల పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి ఆల్పెడజోల్ టాబ్లెట్లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పిల్లలను పట్టిపీడించే ఆనారోగ్య సమస్యల్లో నులిపురుగులు ప్రధానమైనవని అన్నారు. పిల్లల్లో పొట్టల్లో చేరి ఈ నులిపురుగులు వారి ఎదుగుదలకు అడ్డుపడతాయని అన్నారు. నులిపురుగుల నివారణలో భాగంగా సంవత్సరానికి రెండు సార్లు ఆల్పెండజోల్ మాత్రలను ప్రభుత్వమే పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంహెచ్‌వో క్రిష్ణకుమారి, మెడికల్



ఆఫీసర్ డాక్టర్ ఉషారాణి, ప్రిన్సిపల్ రమణమ్మ హవిల్ కుమార్, రాఘజ, రవి, బ్లెస్సీ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

**చివ్వేంల :** నులిపురుగులను నివారిస్తేనే పిల్లలందరూ ఆరోగ్యంగా ఉంటారని



ఎంపిడీవో చక్రాల సంతోష్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పాఠశాలలో హాజరైన విద్యార్థులకు ఆల్పెడజోలే టాబ్లెట్ అందించారు. 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరూ టాబ్లెట్స్ నమిలి మింగాలని నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రత పాటించాలని బహిరంగ మలవిసర్జన చేయరాదని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలను మట్టిలో ఆడకుండా చూసుకోవాలని వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైధ్యాధికారి డాక్టర్ జి. భవాని, ఉన్నత పాఠశాల హెచ్ఎం కళావతి, హెల్త్ సూపర్‌వైజర్ శిరోమణి, ఏఎన్ఎం భిక్షవమ్మ, పాఠశాల సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

**మునుగోడు :** ప్రతి పాఠశాలలో నులిపురుగుల నివారణ మాత్రలు అందించాలి అని




ఎంపీపీ స్వామి కర్నాటి స్వామీ యాదవ్ ఉపాధ్యాయులను కోరారు.గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ నులి పురుగులు కడుపులో ఉండటం వలన విద్యార్థుల పెరుగుదల ఆగిపోతుంది అన్నారు. జ్ఞాపక శక్తి మందగిస్తుంది కూడా మందగిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో నివారణ మాత్రలు అందించాలని సూచించారు. అనంతరం తన చేతుల మీదుగా నులి పురుగుల మాత్రలు విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకరి బిక్షం గౌడ్, మునుగోడు పిహెచ్‌సి డాక్టర్ మాధురి, డాక్టర్ నర్మద, ఆశ వర్కర్ కవిత, ఏఎన్ఎం దనమ్మ, పాఠశాల ఛైర్మెన్ శాహధ పాఠశాల బృందం పాల్గొన్నారు.

**అడవిదేవులపల్లి :** ప్రాథమిక పాఠశాల మోల్కచర్లలో గురువారం నాడు జాతీయ



నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు అందజేయటం జరిగిందని ప్రధానోపాధ్యాయులు వడిత్య వెంకట్రామ్ తెలిపారు. పొట్టలో పురుగులు చేరిన తర్వాత పొత్తి కడుపు నొప్పి, వికారం, వాంతులు అవుతాయి. చాలా మందికి డయేరియా వస్తుందని, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం భాగ్యలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు, విజయలక్ష్మి, లక్ష్మి ప్రసన్న, కృష్ణయ్య, వీరేశ్, అటెండర్ యేసు, ఆరోగ్య కార్యకర్తలు నాగలక్ష్మి, రోజా, అంగన్వాడీ కార్యకర్తలు మంగళగిరి రాణి, సంపంగుల సునీత పాల్గొన్నారు.

**పెన్‌పహాడ్ :** జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా గురువారం మండల



కేంద్రంలోని జడ్పీ పాఠశాలల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను ముఖ్య అతిథిగా హాజరైన ఎంపిడిఓ వెంకటేశ్వర్ రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి స్రవంతి మాట్లాడుతూ మాట్లాడుతూ నులిపురుగులు సన్నని దారంలాగా పేగులకు అంటిపెట్టుకుని రక్తాన్ని పీలుస్తుంటాయని తెలిపారు. కలుషిత ఆహారం తినడం వల్ల మూడు రకాలైన నులిపురుగులు కడుపులో చేరే అవకాశముందన్నారు. భోజనానికి ముందు తర్వాత, మలవిసర్జన తర్వాత సబ్బుతో చేతులను శుభ్రం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ దొడ్డి నరేష్, మండల విద్యాధికారి రవి, హెచ్ఈఓ చంద్రశేఖర్ రాజు, సూపర్వైజర్లు సైదయ్య, శ్రీలక్ష్మి, కార్యదర్శి శివ, ఏఎన్ఎం వీరమ్మ, వీరమ్మ, అంగన్‌వాడీ, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

**దేవరకొండ :** జాతీయ నులిపు రుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా నేడు దేవరకొండ మండల పరిధిలోని తూర్పుపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులక అల్పెండ జోల్ టాబ్లెట్‌ను పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, అనంతరం పాఠశాల బృందం, వైద్య ఆరోగ్య శాఖ వారి బృందం వారి కలిసి ఎమ్మెల్యేను శాలు వాతో సత్కరించారు. ఈ సంద ర్భంగా







వైద్యాధికారి మాట్లాడుతూ ఈ వ్యాధి పిల్లలను పట్టిపీ డించే అనారోగ్య సమస్యల్లో నులిపురుగులు ప్రధా నమైన వని అన్నారు. నులి పురుగుల నివారణలో భాగంగా ఏటా రెండు సార్లు ఆల్బెం డజోల్ మంత్రాలను ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ జాని యాదవ్, జెడ్పిటిసి అరుణ సురేష్ గౌడ్, డిప్యూటి హెచ్ ఎం హెచ్ఓ కృష్ణ కుమారి, మండల వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయ, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంసింగ్, కార్యకర్తలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీకేజీలో బిజెపి నాయకుల హస్తం

(మొదటిపేజీ తరువాయి)

వాటిని వెంటనే కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. ఏ రాష్ట్రం ఆ రాష్ట్రంలో పరీక్షలు నిర్వహిస్తుందని కానీ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాల హక్కులను కాలు రాసే విధంగా వ్యవహరిస్తూ కేంద్రమే పరీక్షలు నిర్వహించడం సరైంది కాదని ఆరోపించారు. 300 పైగా సీట్లు సాధిస్తామని గొప్పగా చెప్పిన నరేంద్ర మోడీ ప్రభుత్వం చావు తప్పి కన్ను లొట్ట పోయినట్టుగా 240 సీట్లకే పరిమితం అయిందన్నారు. దేవుడి పేరుతో రాజకీయాలు చేసినా అయోధ్యతో పాటు అనేక ప్రాంతాలలో బిజెపి ఓడిపోయిందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హామీలన్నింటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీపై స్పష్టమైన ప్రకటన చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. అంతకుముందు పార్టీ కార్యక్రమం(ప్రోగ్రాం) అనే క్లాసును సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పి సోమయ్య బోధించారు. అనంతరం సిపిఐ(ఎం) జిల్లా కర్తవ్యాల రిపోర్టును జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రవేశపెట్టారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు ప్రిన్సిపల్ గా వ్యవహరించిన ఈ శిక్షణ తరగతుల్లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, పారేపల్లి శేఖర్ రావు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, వీరబోయిన రవి, చిన్నపంగ నరసయ్య, మండల కమిటీ సభ్యులు నెమ్మాది లక్ష్మి, గుంజ వెంకటేశ్వర్లు, మడ్డి అంజిబాబు, గుర్రం గోపాల్ రెడ్డి, కొండమీది రాములు, నెమ్మాది వీరయ్య, ఇరుగు రమేష్, ధనియాకుల శ్రీను, గోపాలదాసు నాగయ్య, సిరిపంగి సోమన్న , బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, డివైఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి జె నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో

# మోడల్ స్కూల్, గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయాలి



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో మోడల్ స్కూల్, గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయాలని పిడిఎస్‌యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వాలు మండల కేంద్రంలో గురుకులాలు మోడల్ స్కూల్ ఏర్పాటు చేయాలని అనేక దఫాలు విన్నవించినప్పటికీ పట్టించుకోలేదని, ఈ ప్రభుత్వమైనా మోడల్ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిఐ ధనుంజయ ఆధ్వర్యంలో నెంబర్ ప్లేట్‌లేని వాహనాలు సీజ్



కొండమల్లేపల్లి మేజర్ న్యూస్ః కొండమల్లేపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో సీఐ ధనుంజయ, ఎస్సై రామ్మూర్తి ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా 16 నెంబర్ ప్లేట్లు లేని వాహనాలను సీజ్ చేసి వాహనదారులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని కొండమల్లేపల్లి ఎస్సై రామ్మూర్తి తెలిపారు.

# బొల్లక జానయ్యను పరామర్శించిన సురేష్ రావు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని మాచారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లక జానయ్య అనారోగ్యంతో బాధ పడుతుండడంతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ పట్టణ ప్రజలకు తాగు నీటి కొరత లేకుండా చూడాలి

## ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ మేజర్ న్యూస్ః పట్టణంలోని మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ్మా పిలుపు మేరకు మిషన్ భగీరథ నీటి శుద్ధి చేసే పంప్ హౌస్‌ను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.





దేవరకొండ ప్రజలకు 24 గంటలు త్రాగునీరు అందిచేలా అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఎక్కడ కూడా త్రాగునీటి సమస్యలు నా దృష్టికి రావోద్దని, అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సమస్యలు తలెత్తకుండా చూడాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మల్ ఆలంపల్లి న ర్సింహ్మా, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణలో పూర్తిగా విఫలమైన ఎంఈవో



మిర్యాలగూడ రూలర్ మేజర్ న్యూస్ః మిర్యాలగూడ పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం ఇష్టానుసారంగా ధనార్జనే ధ్యేయంగా ఫీజులు వసూలుచేస్తున్నప్పటికిని, అత్యధిక ధరలతో పుస్తకాలను అమ్ముతున్నప్పటికినీ వాటిని నియంత్రించడంలో మిర్యాలగూడ ఎంఈవో పూర్తిగా విఫలమయ్యారని, అందుకు నిరసనగా ఎంఈవో ఆఫీస్ ముందు శాంతియుత ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించామని సామాజిక కార్యకర్తలు సరికొండ రుషికేశ్వర్ రాజు, చిలుముల కొండలు, ఉప్పతల్ల మహేష్ తెలియజేశారు. ఎంఈవో విధులలో భాగంగా ప్రతి ప్రైవేట్ పాఠశాల ఆవరణలో వారు వసూలు చేసే ఫీజుల వివరాలు, ఆ స్కూల్ యెక్క గవర్నింగ్ బాడీ వివరాలు, అధ్యపకుల యొక్క విద్యార్హత వివరాలు డిస్ప్లే అయ్యే విధంగా ఏర్పాటు చేసే బాధ్యత ఎంఈవో పై ఉన్నప్పటికీ వారు నిర్లక్ష్యం వహించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు విద్యార్థి విభాగం జాతీయ కార్యదర్శి తాళ్లపల్లి సురేష్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి రవీందర్ నాయక్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్, హరి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పేద, మధ్య తరగతి విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించి

## బీసీ యువజన సంఘం మునగోడు నియోజకర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్

సంస్థాన్ నారాయణపురం(మేజర్‌న్యూస్)ః ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలుపరుస్తూ, విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో 25 శాతం పేద విద్యార్థులకు విద్యానందించాలని బీసీ యువజన సంఘం మునగోడు నియోజకర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా నిబంధనలను విరుద్ధంగా యూనిఫాం. పాఠ్యపుస్తకాల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలకు వేలు తీసుకుంటున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. విద్యాహక్కు చట్టం ప్రకారం 25 శాతం పేద మధ్య తరగతి విద్యార్థులకు సీట్లు కేటాయించాలన్నారు. జర్నలిస్టుల పిల్లలకు పూర్తి రాయితీతో కూడిన విద్యాను అందించాలని కోరారు.

# కపూర్ తండ గ్రామానికి బస్ సౌకర్యం కల్పించాలి

## లంబాడి ఐక్య వేదిక లైవ్ అసెంబ్లీ కోఆర్డినేటర్ ఆర్.సూర్యనాయక్



దామరచర్ల, మేజర్‌న్యూస్ ః కపూర్ తండ గ్రామం శాంతి నగర్ గ్రామ పంచాయతీ బస్సు సౌకర్యం కోసం ఈ రోజు మిర్యాలగూడ డిపో డిఎం బి. పాల్ లంబాడి లంబాడి ఐక్య వేదిక లైవ్ అసెంబ్లీ కోఆర్డినేటర్ ఆర్ సూర్యనాయక్ ఆధ్వర్యంలో లెట ర్ ప్యాడ్ ఇవ్వడం జరిగింది. 3 గ్రామ పంచాయతీల ప్రజలు బస్సు లేక అలాగే బడి పిల్లలకు టైమ్‌కి బస్సు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భగనవాన్‌నాయక్, పాండు నాయక్, విజయ్ కుమార్, ప్రసాద్ నాయక్, రాంబాబు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# దివీస్ సంస్థ ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే






వలిగొండ మేజర్ న్యూస్ః మండల పరిధిలోని ఎదుల్లగూడెం గ్రామంలో దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 5 లక్షల 56 వేల రూపాయలతో ఏర్పాటు చేసిన ఫిల్టర్‌ను గురువారం భువనగిరి శాసనసభ సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దివీస్ లేబరేటరీస్ వారు చేస్తున్న సేవలు అభినందనీయమని, అంతే కాకుండా గ్రామాల అభివృద్ధికి దివీస్ లాబరేటరీస్ సంస్థ ప్రొత్సహిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందజేయడం ద్వారా ఎంతో మేలు చేస్తున్నారన్నారు. గ్రామ ప్రజలు ఈ వాటర్ ఫిల్టర్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి వాకిటి పద్మా అనంత రెడ్డి, గ్రామ ఎంపిటిసి గూడూరు వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య, గ్రామస్తులు దివిస్ అధికారి ఎస్ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్, ఆరోగ్య మంత్రి రాజనర్సింహలకు పాలాభిషేకం

## వైద్యశాల సూపరింటెండెంట్ దశరథ్

కోదాడ, మేజర్ న్యూస్ : సీఎం రేవంత్, ఆరోగ్య మంత్రి రాజనర్సింహలకు ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో పాలాభిషేకం చేశారు. వైద్యశాల సూపరింటెండెంట్ దశరథ్, టీవీవీపీ జేఏసీ రాష్ట్ర కో కన్వీనర్ వెలుగు కరుణాకర్ మాట్లాడుతూ వైద్య ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. డాక్టర్ మమత, హెడ్‌నర్సు మంగమ్మ, ఇతర నర్సులు, స్టాఫ్ సతీష్ , రమేష్, శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.



సూర్య



# ఘనంగా నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు

గుండు వెంకటేశ్వర్లు



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు నల్గొండ పార్లమెంట్ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో నల్గొండ పట్టణ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు రాజకీయాల్లో రాణించడానికి ఆమె కృషి ఎంతో ఉంది అని అయన అన్నారు. అదేవిధంగా తన తండ్రి నందమూరి తారకరామారావు ఆశయ సాధన కోసం నారా భువనేశ్వరి కుటుంబం మొత్తం పూర్తిగా రాజకీయాల్లో నిమగ్నమై పార్టీని ముందుకు తీసుకెళ్తున్నారు. యావత్ తెలుగు ప్రజల బాగోగుల కోసం కృషి చేస్తున్నారు. ఆమె ఇదే విధంగా ప్రజలకోసం పాటుపడుతున్న భువనేశ్వరికి ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని ఇలాంటి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులూ కొండేటి దయాకర్, జంపాల చంద్రశేఖర్, భూతం వెంకటయ్య, భూతం మంజుల, వేణు, జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తొట్ల మల్సూర్ జీవిత చరిత్ర ఆవిష్కరణ సభను జయప్రదం చేయండి

- కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : తొట్ల మల్సూర్ జీవిత చరిత్ర ఆవిష్కరణ సభను జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన ఆ సంఘం విలేకరుల సమావేశంలో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు తొట్ల మల్సూర్ జీవిత చరిత్ర పుస్తక ఆవిష్కరణ ఈ నెల 23వ తేదీన నూతనకల్ మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాల్ లో జరుగుతుందని ఈ సభకి గీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కల్లుగీత కార్మిక నేత తొట్ల మల్సూర్ చేసిన త్యాగం, ఆయన పోరాట ఫలితమే గీత కార్మికుల హక్కులని అన్నారు. కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన మన మల్సూర్ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి వేలాదిమంది హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు అబ్బగాని బిక్షం, తుమ్మల సైదయ్య, జిల్లా సహాయ కార్యదర్శి ఉయ్యాల నగేష్, పులుసు సత్యం, శిగ వెంకన్న, శిగ శ్రీను, పనస భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్‌ను ప్రారంభం చేసిన బుర్రి శ్రీనివాస్ రెడ్డి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ పట్టణంలోని గొల్లగూడలో నూతనంగా నెలకొల్పినఅరోరా పాఠశాలను గౌరవ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి తమ చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించారు అనంతరం అరోరా విద్యాసంస్థల చైర్మన్ గొర్రె అశ్విని వెంకట రెడ్డిఅధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించిమున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో దాదాపు 70% పేద ప్రజలు నివసిస్తున్నారని, వారి పిల్లలకు తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందించడానికి ముందుకు వచ్చిన పాఠశాల యజమాన్యాన్ని అభినందిస్తున్నానని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి జడ్పిటిసి లక్ష్మయ్య కౌన్సిలర్లు భాస్కర్, వేణు, సందీప్, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి : ఎంపీపీ, జెడ్పిటిసి




మఠంపల్లి, మేజర్‌న్యూస్ : అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎంపీపీ గండికోట రాజమణి హరికృష్ణ, జెడ్పిటిసి పాశం సురేందర్‌రెడ్డి అన్నారు. గురువారం వారు మండల ప్రజా పరిషత్ కార్యాలయం మందిరంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. ఎంపీడీఓ స్పెషల్ అధికారిగా ఉన్న రాజుపేట తండాలోపారిశుద్ధం లోపించిందని భీమనపల్లి ఎంపిటిసి చిలువేరు విష్ణు సభ దృష్టికి తీసుకెళ్లారు. ఎస్సీ, బీసీ, వసతి గృహాలకు పక్కా భవనాలు నిర్మించాలని సమావేశంలో చర్చించారు. అనంతరం జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు తమ విధులు సక్రమంగా నిర్వహించాలని ప్రజలకు జవాబుదారీగా ఉండాలని ఆయన అధికారులపై మండిపడ్డారు. ఎంపీపీ రాజమణి జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డితో పాటు ఎంపిటిసి సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగులు నివారణ మాత్రలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీవో మునయ్య, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : నీట్ పరీక్ష కుంభకోణంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్యడిమాండ్ చేశారు. గురువారం సిపిఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వ్యతిరేకిస్తూ శ్రీ సత్య ఫంక్షన్ హాల్ నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ పరీక్ష పేపర్ లీకేజీ మూలంగా 24 లక్షల కుటుంబాలు తీవ్ర ఆవేదనలో ఉన్నారన్నారు. వారి పిల్లల భవిష్యత్తు ఏమిటని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల రూపాయలు ఖర్చు పెట్టుకొని కోచింగులు తీసుకొని పరీక్షలు రాస్తే చివరి నిమిషంలో పేపర్ లీకేజీ, కుంభకోణాలు జరిగి విద్యార్థుల భవిష్యత్తు అంతా అంధకారం అయిందని ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి మాట్లాడుతూ నీట్ పరీక్ష పత్రాలు బీహార్, గుజరాత్, హర్యానా రాష్ట్రాలలో లీక్ అయ్యాయని ఆరోపణలు వస్తున్నాయన్నారు. ముఖ్యంగా బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలలో పేపర్ లీకేజీ జరిగిందన్నారు. పేపర్ లీకేజీ లో బిజెపి నాయకుల పాత్ర ఉందని ఆరోపణలు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు. బీహార్ పోలీసులు పరీక్ష పత్రాల లీకేజీ కి సంబంధించి 16 మందిని అరెస్టు చేశారన్నారు. పేపర్ లీకేజీలో అవకతవకలు జరగనప్పుడు




బీహార్లో ఎందుకు 16 మందిని అరెస్టు చేశారో బిజెపి నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ పేపర్ లీకేజీ వెనక కోట్లాది రూపాయలు తారుమారు అయ్యాయని అన్నారు. గ్రేస్ మార్కులు ఉంటాయని ప్రభుత్వం ముందు చెప్పలేదని, మార్కులలో తేడాలు ఎందుకు ఉన్నాయని అడిగితే గ్రేస్ మార్కులు కలిపామని చెబుతున్నారని, ఎంట్రన్స్ టెస్టులలో ఎప్పుడు గ్రేస్ మార్కులు వినలేదు అన్నారు. పేపర్ లీకేజీ అవకతవకలపై కేంద్ర విద్యా శాఖ మంత్రి కానీ, దేశ ప్రధాని నరేందర్ మోడీ కానీ నేటికీ నోరు మెదపలేదని విమర్శించారు. ఏడవ విడత ఎన్నికల సందర్భంగా నేను దేవదూతను అని దేశాన్ని రక్షించేందుకు దేవుడు నన్ను పంపించాడని చెప్పిన మోడీకి పేపర్ లీకేజీ తెలవకపోవడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. ప్రధాని దేవుడైతే ఆయన పాలనలో పరీక్ష పత్రాలు లీక్ ఎందుకు అయ్యాయని ప్రశ్నించారు. ఇటీవల జరిగిన నెట్ పరీక్షలలో సైతం అవకతవకలు జరిగాయని వాటిని వెంటనే కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. ఏ రాష్ట్రం ఆ రాష్ట్రంలో పరీక్షలు నిర్వహిస్తుందని కానీ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాల హక్కులను కాలు రాసే విధంగా వ్యవహరిస్తూ కేంద్రమే పరీక్షలు నిర్వహించడంసరైంది కాదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోలిశెట్టి యాదగిరిరావు, పారేపల్లి శేఖర్ రావు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, సిపిఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, వీరబోయిన రవి, చిన్నపంగ నరసయ్య, మండల కమిటీ సభ్యులు నెమ్మది లక్ష్మి, గుంజ వెంకటేశ్వర్లు, మడ్డి అంజిబాబు, గుర్రం గోపాల్ రెడ్డి, కొండమీది రాములు, నెమ్మాది వీరయ్య, ఇరుగు రమేష్, ధనియాకుల శ్రీను, గోపాల్ దాసు నాగయ్య, సిరిపంగి సోమన్న, బొమ్మిరెడ్డి గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్నం భోజనం అందించాలి

- కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్నం భోజనం అందించాలని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి, ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్ సూచించారు. గురువారం చింతపల్లి మండల కేంద్రములోని ప్రాథమిక పాఠశాలలో ఆకస్మికంగా మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెనూ సక్రమంగా పాటించాలి అని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్. ఆంజనేయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో పుస్తకంలు పెన్నులు పంపిన చేసిన పిల్లి రామరాజు యాదవ్

- ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య - విద్యార్థులు పట్టుదలతో ఏదైనా సాధించవచ్చు



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ పట్టణంలోని 8వ వార్డు అక్కాలాయిగూడెంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆర్కే ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ నోట్ బుక్స్, పెన్, పెన్సిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిల్లి రామరాజు యాదవ్ మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలోని 8వ వార్డు అక్కాలాయి గూడెంలోని ప్రైమరీ స్కూల్లో 1వ తరగతి నుండి 5వ తరగతి చదువుతున్న విద్యార్థి విద్యార్థులకు ఆర్.కె.ఎస్. ఫౌండేషన్ ద్వారా నోట్ బుక్స్ పెన్స్, పెన్సిల్స్ అందించడం జరిగిందన్నారు. అదే విధంగా ఎప్పుడు కూడా ఈ పాఠశాలకు నాయొక్క సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. ప్రభుత్వం పాఠశాల అంటేనే నిరుపేద విద్యార్థులు ఉంటారు కాబట్టి వారికి రాష్ట్ర ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు,యూనిఫాం మాత్రమే కాకుండా నోట్ బుక్స్, బ్యాగ్స్, సామగ్రి అందించాలని కోరారు. విద్యార్థులు ఒక లక్ష్యం ఏర్పరచుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. నేను కూడా ఇదే పాఠశాలల్లో చదివానని గుర్తు చేసుకున్నారు. అదే స్కూల్లో నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్స్ పంపిణీ చేయడం చాలా సంతోషకరంగా ఉన్నదని ఆయన అన్నారు అదే విధంగా విద్య, వైద్య రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. సొంత ఖర్చులతో ఆర్.కె.ఎస్. ఫౌండేషన్ ద్వారా నల్లగొండ నియోజకవర్గంలో చేసినటువంటి కార్యక్రమాలను గుర్తు చేశారు. రానున్న రోజుల్లో ఫౌండేషన్ ద్వారా నల్లగొండ నియోజక వర్గంలో విస్తృతంగా సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెడ్మాస్టర్ భారతి, ఉపాధ్యారాలు మంజుల, మేకల రవి, తంగెళ్ళ రవీందర్ రెడ్డి, విద్య సాగర్ రెడ్డి, దూడిమెట్ల నగేష్, బత్తుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మనసున్న నేత, పేదల దేవుడు ఉత్తమ్

పండగలా ఉత్తమ్ జన్మదిన వేడుకలు 220 మంది పేద విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

జాన్ పహాడ్ దర్గాలో ప్రత్యేక పూజలు



పాలకవీడు, మేజర్‌న్యూస్ ః జిల్లా మంత్రి, స్థానిక శాసన సభ్యులు కెప్టెన్ నలమాద ఉత్తమ కుమార్ రెడ్డి మనసున్న మహానేత, పేదల దేవుడని పాలకవీడు ఎంపీపీ భూక్య గోపాల్, జెడ్పిటిసి మాలోతు బుజ్జి మోతీలాల్ నాయక్‌లు కొనియాడారు. గురువారం జిల్లా మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని పాలకవీడు మండలంలోని జాన్ పహాడ్ దార్గలో ప్రత్యేక పూజలు చేశారు. పాలకవీడు మండల కేంద్రంలోని కస్తుర్బా పాఠశాలలలో విద్యార్ధినలతో కలిసి జన్మదిన కేక్ కట్ చేశారు. అనంతరం అదే పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 220 మంది నిరుపేద విద్యార్థినిలకు రూ 75 వేల విలువైన దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలంటే ప్రేమ, అభిమానం కలిగిన ఉదాత్తమైన గుణాలు కలిగిన మహానేత ఉత్తమ్ అని ప్రశంసించారు. ఉత్తమ్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంతో పాటు పాలకవీడు మండలం అన్ని రంగాలలో అభావృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహారావు, ప్రధనా కార్యదర్శి నిమా నాయక్, వైస్ఎంపీపీ పిన్నెల్లి ఉపేందర్, బెట్టతండా, పాలకవీడు మాజీ సర్పంచ్‌లు మోతీలాల్ నాయక్, బూశిపల్లి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విధులను సక్రమంగా నిర్వర్తించాలి

- చండూరు ఆర్డీవో సుబ్రహ్మణ్యం

- నూతన రేషన్ డీలర్‌లకు నియామక పత్రాలు అందజేత

మునుగోడు, మేజర్‌న్యూస్ : విధులను సక్రమంగా నిర్వర్తించాలి అని చండూరు ఆర్డీవో సుబ్రహ్మణ్యం అన్నారు. గురువారం చండూరు ఆర్డీవో కార్యాలయం లో మునుగోడు మండలం నుండి నూతనంగా ఎంపికైన ఏడుగురు కొత్త రేషన్ డీలర్లు ఆయన చేతుల మీదుగా నియామక పత్రం అందించినారు. ఈ కార్యక్రమంలో మునుగోడు తహాశీల్దారు నరేందర్ సిబ్బంది పాల్గొన్నారు.



# నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములయ్యేందుకు ముందుకు వచ్చిన కిట్స్ విద్యార్థినులు

హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే పద్మావతి

కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : నియోజకవర్గ అభివృద్ధిలో తమవంతు పాత్ర పోషించి, భాగస్వాములయ్యేందుకు కిట్స్ విద్యార్థినులు ముందుకు వచ్చారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే పద్మావతికి తెలుపడంతో ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పద్మావతి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా నియోజకవర్గంలో అభివృద్ధి పనుల్లో తమ వంతుగా సహాయం చేసేందుకు విద్యార్థినులు ముందుకు రావడం శుభ పరిణామం అన్నారు. ప్రజలను చైతన్యవంతులను చేయడం, సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం, ఇతర సేవా కార్యక్రమాల్లో విద్యార్థినుల సహకారం తీసుకొని ముందుకు సాగుతామన్నారు. శ్రావణి, నందిని, మణి దీపిక, మైథిలి, రేణుక, అక్షిత, కావేరి, స్టెల్లా, శోభ, సిరిచందన, నాగేశ్వరరావు, నరహరి, రవి కిరణ్ పాల్గొన్నారు.



# నీట్ పరీక్షను రద్దు చేయాలి : బొమ్మరబోయిన నాగార్జున



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా శాసన కేంద్రంలో యన్.జీ కళాశాల దగ్గర ఇటీవల నిర్వహించిన కేంద్ర ప్రభుత్వం నీట్ పరీక్ష పేపర్ లీక్ జరిగినందున నీట్ పరీక్ష రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనగా బి.ఆర్.యస్.వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరాబోయిన నాగార్జున అధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేయటం జరిగింది. ఈ సందర్భంగా బి.ఆర్.యస్.వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు బొమ్మరబొయిన నాగార్జున ముదిరాజ్, కట్ట శ్రీను మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు అనేక లక్షల రూపాయలు పెట్టి,కొచింగులు తీసుకొని మెడికల్ కళాశాలల అర్హత పరీక్ష రాసినారు. ఈ యొక్క నీట్ పరీక్షలు కేంద్ర ప్రభుత్వ అలసత్వం వల్ల ఆయా సెంటర్లో పరీక్ష పత్రాలు లీక్ కావడం వల్ల నీరు పేద విద్యార్థుల భవిష్యత్తు అగమైంది కావున తక్షణమే ప్రధాన మంత్రి మోడీ స్పందించి నీట్ పరీక్ష రద్దు చేసి ఇంటర్ మిడియెట్ మార్కుల ఆధారంగా ర్యాంకులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఆఆ రాష్ట్రాలు నిర్ణయించుకునే విధంగా అధికారాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.యస్.వి నాయకులు నోముల క్రాంతి యాదవ్, మిరియాల సైదులు, నరేష్, వెంకట్, రాంబాబు, లింగాస్వామి, వెంకన్న, ఆంజనేయులు, యాదగిరి, సైదులు, రమేష్, శ్రీను, మధు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

## ఎమ్మెల్యే పద్మావతి





కోదాడ, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల పక్షపాతి అని ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. కొమరబండలో మంత్రి ఉత్తమ్ మంజూరు చేసిన రూ. 25 లక్షలతో నిర్మిస్తున్న ఖబరస్తాన్ ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఇస్లాం మతస్తులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని పేర్కొన్నారు. మస్జిద్‌లు, ఈద్గాలు, షాదీఖానాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, సీహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు, ఎంఎ జబ్బార్, కౌన్సిలర్లు ఖదీర్, నెమ్మాది వీరబాబు, మామిడి పద్మావతి, సంపెట రవి, మామిడి రామారావు, నెమ్మాది దేవమణి పాల్గొన్నారు.

# బాణోతు గోపినాయక్ సేవలు అభినందనీయం





కోదాడ, మేజర్ న్యూస్ : ప్రభుత్వ హాస్టళ్ళలో 40 సంవత్సరాలుగా సేవలందించిన బాణోతు గోపి నాయక్ సేవలు అభినందనీయమని పలువురు గిరిజన సంఘాల నాయకులు, టీఎన్జీఓ నాయకులు కొనియాడారు. బాలాజీనగర్ గిరిజన బాలికల హాస్టల్‌లో పనిచేస్తున్న ఉద్యోగ విరమణ పొందిన బాణోతు గోపి నాయక్ దంపతులను ఘనంగా సన్మానించారు. వంగపల్లి పద్మ, సైదా నాయక్, హాజీ నాయక్, హనుమా నాయక్, బాలాజీ, జగ్గు, మణిరాం, పద్మబాయి, అమర్‌సింగ్, నవీన్ నాయక్, రాజు, గోపి రాథోడ్, పంతుల్య, రవి, పద్మ, నాగజ్యోతి, కవిత, వెంకటరెడ్డి, రవి, సాయి, రాములు, గిరిధర్, వీరన్న పాల్గొన్నారు.

ఫోటోః 20 నేరేడుచర్ల 02

# ఫుడ్ సేఫ్టీ అధికారి ఆకస్మిక తనిఖీ



హాలియా, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లాలోని హాలియా మున్సిపాలిటీ పరిధిలో గల బేకరీలపై జిల్లా ఇంచార్జ్ ఫుడ్ సేఫ్టీ అధికారి పి.స్వాతి హాలియా మున్సిపల్ కమిషనర్ మునవర్ అలీ, వారి సిబ్బందితో కలిసి గురువారం తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో భాగంగా ఫిర్యాదు మేరకు ఫేమస్ బైక్స్ అను బేకరీలో అపరిశుభ్రంగా ఉన్న బేకింగ్ గదులను పరిశీలించి 15వేల రూపాయలు జరిమానా విధించారు అలాగే అనుమానిత ఆహార నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం హైదరాబాదులో గల స్టేట్ ఫుడ్ ల్యాబ్ కి పంపించారు రిపోర్ట్స్ కల్తీ అని తేలితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వాతి తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం జరిపిన అపరిశుభ్రత కలిగిన కల్తీ ఆహారం విక్రయించి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు ఇకపై తరచుగా ఆకస్మిక దాడులు కొనసాగుతాయని విక్రయదారులు ముఖ్యంగా హెూటల్స్ బేకరీలు, స్వీట్ షాపులు నడిపేవారు ప్రజలకు నాణ్యమైన కల్తీ లేని ఆహారాన్ని అందించాలని లేనిచో వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అపరిశుభ్ర వాతావరణం కలిగియున్నందున బేకరీని మున్సిపల్ కమిషనర్ తాత్కాలికంగా మూసివేయడం జరిగిందని అన్ని నిబంధనలు పాటించి వ్యాపారం జరపాలని ఆయన తెలిపారు మరియు కుళ్ళిపోయిన ఆహారము బ్రెడ్ ప్యాకెట్స్ పండ్లను అధికారులు ధ్వంసం చేశారు అలాగే హాలియా పట్టణంలో గల ప్రభుత్వ బీసీ సంక్షేమ హాస్టల్లో జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ పి స్వాతి ఆకస్మికంగా తనకి నిర్వహించి వంట గదులను మరియు స్టోర్ రూమ్ లో పరిశుభ్రతను పాటించి తీసుకోవలసిన తగు జాగ్రత్తలను ప్రిన్సిపల్ గారికి సూచించారు పిల్లలకు వేడివేడి భోజనం అందించాలని నాణ్యమైన సరుకులను వాడాలని యాజమాన్యానికి వారు తెలిపారు.

# పెంచికల్ దిన్నె ఊర చెరువు కబ్జాపై సమగ్ర సర్వే

నేరుడుచర్ల మేజర్ న్యూస్ః నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్నె గ్రామ ఊర చెరువు విస్తీర్ణం చుట్టుపక్కల రైతులు ఆక్రమణలు చేయగా జిల్లా కలెక్టర్‌కి, మండల తహసిల్దార్‌కి, ఇరిగేషన్ అధికారులకు చెరువు సొసైటీ సభ్యులు, గ్రామనాకి చెందిన యువకులు వూట్కూరి భార్గవ్ సైదులు, సిరికొండ రామకృష్ణ, నాయిని సైదులు ధరఖాస్తులు ఇవ్వగా ఇరిగేషన్ అధికారుల సిఫారసు మేరకు గురువారం చెరువు చుట్టూ మండల సర్వేయర్ గాయత్రి సర్వే నిర్వహించగా ఇరిగేషన్ ఏ.ఈ. రాజేశ్వరి పర్యవేక్షణలో సర్వే చేయగా సొసైటీ సభ్యులు పరువురు గ్రామస్తులు హాజరై ఇట్టి సర్వే వివరాలు త్వరలో వెల్లడించి హద్దులు నిర్ధారించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వింజమూరు వెంకటయ్య, ఎడవల్లి వెంకటకృష్ణ, సిరికొండ మట్టయ్య, పసుపులేటి నరసింహరావు, యమగాని రాంబాబు, సిరికొండ నాగయ్య, ఏమగానిక నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 22కు మార్పు

*నల్గొండ జిల్లా బ్యూరో*

ఈ నెల 21న రాష్ట్ర క్యాబినట్ సమావేశం ఉన్నందున నల్గొండ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆదేశాల మేరకు 21వ తేది నిర్వహించాల్సిన జిల్లా పరిషత్ సమావేశాన్ని 22కు మార్చినట్లు జిలాల పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ప్రేమ్ కరణ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# నడిగూడేం డిప్యూటీ తహసిల్దార్‌గా హేమలత

నడిగూడేం,మేజర్‌న్యూస్:నడిగూడేం మండల డిప్యూటీ తహసిల్దార్ గా హేమలత ఉద్యోగ భాధ్యతలు స్వీకరించారు.హేమలత గతం లో మఠంపల్లి మండల డిప్యూటీ తహసిల్దార్ గా ఉద్యోగ,భాధ్యతలు నిర్వహించి బదిలీ పై ఇక్కడికి వచ్చారు.ఈ సంధ ర్భంగా ఆమె మాట్లాడుతు మండల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

# విద్యార్థులకు ప్యాడ్స్, నోట్ పుస్తకాల అందజేత

సంస్థాన్ నారాయణపురం(మేజర్‌న్యూస్)ః మండలంలోని అల్లందేవి చెరువు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్దులకు కాంగ్రేస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బాత్క శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ప్యాడ్స్, నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్ధులు ఉన్నత స్థాయిలో ఎదగాలని తల్లిదండ్రుల పేరును నిలబెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు గుండు రాజు, బి.ఉపేందర్, గాలయ్య, నర్సింహ్మ, జంగయ్య, విద్యార్ధులు పాల్గోన్నారు.

# రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ ః రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృాఎతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృాఎతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. చత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఎఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చానని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు. కానీ కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకు దండిగా కాసులపంట పండించింది. ఫసల్ బీమా యోజన కింద 2016-17లో ప్రయివేట్ బీమా కంపెనీలు ప్రీమియం రూపంలో రైతుల నుంచి 21,500 కోట్లు దండుకున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పరిహారం కింద 4,270 కోట్లు క్లెయిమ్ చేయగా, 714 కోట్లు మాత్రమే ఇచ్చాయి. దీనిని బట్టి ఈ ఫసల్ బీమా యోజన ఎవరికోసం ఉద్దేశించిందో ఇట్టే అర్థమవుతోంది. వ్యవసాయరంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, మేడ్ ఈజీ బిజినెస్ వంటి విధానాల ద్వారా మోడీ సర్కార్ ఈ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది. దీనికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీలు సమైక్య పోరాటాలను ఉధృాఎతం చేయడం ఒక్కటే మార్గం.

# ఘనంగా మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కుందూరు జానారెడ్డి జన్మదిన వేడుకలు

## పాల్గొన్న కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





మిర్యాలగూడ మేజర్ న్యూస్ః కుందూరు రఘువీర్ రెడ్డి క్యాంప్ కార్యాలయం నందు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా బంధువు కుందూరు జనారెడ్డి, ఇరిగేషన్, పైరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తల సమక్షంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి అనంతరం మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పీసీసీ మెంబర్ చిరుమరి కృష్ణయ్య, మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డి, మిర్యాలబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పోదల శ్రీనివాస్, ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు సలీం, కాంగ్రెస్ నాయకులు రామలింగయ్య యాదవ్, మాలికాంతరెడ్డి, బొంగర్ల కిరణ్, సురేష్ పాల్గొన్నారు.

**కొండమల్లేపల్లి :** పట్టణంలో గురువారం ఉదయం 11 గంటలకు కాంగ్రెస్ పార్టీ




మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్‌రెడ్డిల సమక్షంలో మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి ల జన్మదిన వేడుకలు అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు ఉండటం వల్ల జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధికి బాటలు వేస్తూ సస్యశ్యామలం చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**కోదాడ :** మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమ, బాబు ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్ జన్మదిన



వేడుకలు ఘనంగా నిర్వహించారు. మునిసిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, చింతకుంట్ల లక్ష్మీనారాయణ, వంగవేటి రామారావులు కేక్ కట్ చేశారు. పేదలకు అల్పాహారం పంపిణీ చేశారు. నెమ్మాది ప్రకాష్ బాబు, దేవమణి, చందు నాగేశ్వర రావు, లైటింగ్ ప్రసాద్, బాగ్దాద్, వంటిపులి శ్రీను, ఎస్‌దాని, ముస్తఫా పాల్గొన్నారు.

**కోదాడ :** మునిసిపల్ ఆఫీస్‌లో మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.



మునిసిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు కేక్ కట్ చేశారు. కమిషనర్ రమాదేవి, మేనేజర్ రాబిన్, కౌన్సిలర్లు గందం యాదగిరి, షాబుద్దీన్, మదార్, కర్రి సుబ్బారావు, పెండెం వెంకటేశ్వర్లు, గుండెల సూర్యనారాయణ, వెంపటి మధుసూదన్, మైసా రమేష్, దేవమణి పాల్గొన్నారు.



**కోదాడ :** మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంచి పెట్టారు. ఎమ్మెల్యే పద్మావతి, లక్ష్మీనారాయణ రెడ్డి, సుందరి వెంకటేశ్వర్లు, నల్లపాటి శ్రీనివాస్, సాయి, రవి, నవీన్, నాగార్జునరెడ్డి, షరీఫ్, నరేష్, తూమాటి నాగిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

**కోదాడ రూరల్ :** గుడిబండలో మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు ఘనంగా



నిర్వహించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, జడ్పీటీసీ కృష్ణ కుమారి శేషు, మండల పార్టీ అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, ఇర్ల నర్సిరెడ్డి, కుక్కడపు నాగరాజు, సైదులు, నవరత్నరెడ్డి, హసన్ అలీ, నాయకులు పాల్గొన్నారు.

**నేరేడుచర్ల :** రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మాత్యులు కెప్టెన్ నల్లమాద



ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కాంగ్రెస్‌పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు కొనతం వెంకట్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్‌లు కట్ చేసిప పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ర ణపంగా నాగయ్య, షేష్ భాషా, సోమప్ప, దేవాలయ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ, మత్స్య సొసైటీ చైర్మన్ యామిని వీరయ్య నాయకులు చిన్న సీతారం రెడ్డి పాల్గొన్నారు.

**నడిగూడేం :** నడిగూడేం మండల వ్యాప్తంగా మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రం లో నిర్వహించిన వేడుకల్లో మాజీ సర్పంచ్ చిల్లంచర్ల సత్యనారాయణ,మాజీ వైస్ ఎంపీపీ గుండు శ్రీనివాస్,మండల పార్టీ ఉపాధ్యక్షులు దున్న శ్రీనివాస్,నాయకులు కాసాని వెంకన్న,నాగరపురాము,కత్తి విజయ్,గుండు మహేందర్,కాసాని శివ కృష్ణ,గుండు గోపి,దున్నా రాజు,కాసాని వెంకట్ నారాయణ,ఉప్పతల శ్రీనివాస్,ఎలకా శ్రీనివాస్ రెడ్డి,గుంజా ఎల్లయ్య,దున్న శ్రీకాంత్,గంటెపంగు విజయ్,దున్న దినేష్, తదితరులు పాల్గొన్నారు.పద్మావతి యువ సేన ఆధ్వర్యం లో..మునగాల మండలం ముకుందాపురం లో పద్మావతి యువ సేన ఆధ్వర్యం లో వృధ్ధాశ్రమం లో వృద్దులకు పండ్లు పంపిణీ చేసారు.ఈకార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి వేపూరి తిరపతమ్మ సుధీర్,గంటెపంగు విజయ్,దున్న దినేష్,దున్న శ్రీకాంత్,మునగలేటి విజయ్,హైమద్,చారి,శ్రీఉ,గోపాల్,శ్రీను,రాజా,మహేష్,నాగరాజు,సతీష్, రియాజ్, మురళీ తదితరులు పాల్గొన్నారు.

**మునగాలలో...** మండల కేంద్రం తో పాటు అన్ని గ్రామాల్లో మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రం లో జరిగిన వేడుకల్లో ఈకార్యక్రమం లో ఎంపీపీ యలక బిందు,వైస్ ఎంపీపీ బుచ్చిపాపయ్య,జడ్పీటీసీ దేశిరెడ్డి జ్యోతి, ఎంపీటీసీలు కాసర్ల కల్పన,ఉప్పుల రజిత,కాసర్ల కోటేశ్వరావు, మండల పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యం లో ముకుందాపురం లోని ఇందిరి వృద్ధ అనాథశ్రమం లో ఫౌండేషన్ వ్యవస్థాపకులు కోదాడ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగి రెడ్డి మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.వృద్దులకు పండ్లు పంపిణీ చేసారు.ఆనంతరం అన్నదానం నిర్వహించారు.కార్యక్రమం లో మాజీ సర్పంష్ పందిరి కళావ తి, పౌండేషన్ కార్యదర్శి యిమ్మడి సతీష్,గౌరవ సలహాదారులు ఎస్ఎస్ రావు,మాజీ ఉప సర్పంచ్ నాగేశ్వరావు,ఆశ్రమ నిర్వాహకురాలు విజయమ్మ తదితరులు ఉన్నారు.

**కోదాడ :** మంత్రి ఉత్తమ్ జన్మదినం సందర్భంగా సామాజిక కార్యకర్త గోవింద నవీన్



ఆధ్వర్యంలో రక్తదానం నిర్వహించారు. మునిసిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు పాల్గొని కేక్ కట్ చేసి రక్తదాన శిబిరం ప్రారంభించారు. తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు రక్తదానం చేస్తున్నట్లు పేర్కొన్నారు. నరేష్, కౌన్సిలర్ గందం యాదగిరి, నిఖిల్, అమీర్, సుమన్, సాయి, మాతంగి సైదులు, వెంకటేష్ పాల్గొన్నారు.

**హాలియా :** జనహృదయనేత, నాగార్జునసాగర్ నియోజకవర్గ రాజకీయ పెద్దలు,



మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి పుట్టినరోజు సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన హాలియా మున్సిపల్ చైర్ పర్సన్ గౌరవ సలహాదారులు ఎడవెల్లి నరేందర్ రెడ్డి నల్గొండ జిల్లా మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టిప్రోలు యాదగిరి కాంగ్రెస్ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ



శాలిగౌరారం మేజర్ న్యూస్ః పిల్లలకు సోకే వ్యాధుల పట్ల తల్లి దండ్రులు అప్రమత్తంగా ఉండాలని శాలిగౌరారం మండల వైద్యాధికారి ఎకె సూర్య శిల్ప కోరారు. గురువారం శాలిగౌరారం జెడ్పి స్కూల్‌లో నులి పురుగుల నివారణ మాత్రలను విద్యార్థులకు డాక్టర్ సూర్య శిల్ప పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జోగు సైదమ్మ శ్రీనివాస్, వైద్య సిబ్బంది వెంకటేశం, రాములమ్మ, మోలుగూరి భాస్కర్, అంగన్వాడి టీచర్ టేకుల సంధ్య, ఆశా వర్కర్ గణపతి ఉపాధ్యాయలు తదితరులు పాల్గొన్నారు.

# మెడ్ సిటీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఉచిత క్యాంప్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మల్లాపురం గ్రామ పంచాయతీ ఆవరణంలో గురువారం మెడ్ సిటీ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ వారు మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ ఎంపీటీసీ కర్రె విజయ వీరయ్య ముఖ్యఅతిథిగా విచ్చేశారు. మాట్లాడుతూ గ్రామ ములో ఉన్న ప్రజలందరూ ఈ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డాక్టర్ లు దస్తగిరి భవిత అక్షయ బాబుగౌడ్, సురేష్, రఘు, ముఖ్య డాక్టర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. మన ఊరి ని పూర్తి ఆరోగ్యవంతమైన గ్రామంగా ఉండాలని గ్రామ ప్రజలు పరిశుభ్రత పాటించాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో దుద్దురు వెంకటేష్, గుజ్జ ఉపేందర్ శిఖ బిక్షపతి, కర్రె చంద్రశేఖర్, శిఖ శ్రీకాంత్, రాజు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో నిత్యారాధనలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో గురువారం నిత్య ఆరాధనలు శాస్త్ర యుక్తంగా సాగాయి. హరిహరులను ఆరాధిస్తూ మొక్కులు చేపట్టారు. వేకువజామున సుప్రభాతం చేసి పూజారులు హారతి నివేదించారు. ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. వేదమంత్రాలతో ఆలయంలో సుదర్శన నారసింహ హెూమం చేపట్టారు. విశ్వక్సేన ఆరాధనతో నారసింహ కళ్యాణం చేశారు. చరమూర్తుల మందిరంలో రామలింగేశ్వర స్వామిని కొలుస్తూ అభిషేకం చేశారు. పాత గుట్టలో నిత్యారాధనలు కల్యాణోత్సవ పర్వాలు జరిగాయి. గురువారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 26,14,890.

# కాంగ్రెస్ యువజన అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్‌గా ఆవుల నందిని శ్రీనివాస్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ నల్గొండ పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి అన్న చేతుల మీదుగా నల్గొండ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్‌గా నియామక పత్రాన్ని అందుకున్న ఆవుల నందిని శ్రీనివాస్‌కు హార్థిక శుభాకాంక్షలు.

# కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

## కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్‌చేయాలి

## ఏఐటియుసి కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి డిమాండ్




చండూర్ మేజర్ న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కార్మికశాఖను సమీక్షించి కాంట్రాక్ట్ కార్మికులందరిని రెగ్యులర్ చేసి రాష్ట్రంలో వివిధ రంగాల కార్మికులు ఎదుర్కుంటున్న సమస్యలు పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం చండూర్‌లో ఏఐటియుసి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పల్లా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల కాల ంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్షలు చేయడానికి ప్రయత్నం చేయడం లేదని ఆరోపించారు. కార్మిక శాఖలో అనేక పోస్టులు ఖాళీగా ఉండి సంక్షేమ పథకాలు అమలు చేయలేకపోతున్నారని అన్నారు. 2వ ఎఎన్ఎంలను పర్మనెంట్ చేయాలని, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలకు కనీస వేతనం 18000 ఇస్తామని చెప్పి నేటికి అమలు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్షులు దోటి వెంకన్న, కార్యదర్శి జెల్లా శ్రీనివాస్, నాయకులు సత్తయ్య, బి శ్రీను, రవి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమాలను విస్మరించిన ప్రభుత్వాలకు గుణపాఠం తప్పదు

## చాడ వెంకటరెడ్డి సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వాలకు గుణపాఠం తప్పదు అని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి గారు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో నిర్వహిస్తున్న దళిత హక్కుల పోరాట సమితి మూడు రోజుల శిక్షణ తరగతులలో భాగంగా ముగింపు సమావేశానికి టీ తాళ్లపల్లి లక్ష్మణ్, రమాదేవిలు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాలా వెంక రెడ్డి వారు మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయని అలా విస్మరించడం కారణంగానే దేశంలో నిరుద్యోగం పేదరికం ఆకలి చావులు పెరిగిపోతున్నాయని అన్నారు. ప్రతి ఎన్నికల్లో కేంద్రంలో రాష్ట్రంలో ప్రభుత్వాలు అనేక రకాల హామీలను ఇచ్చి వాటి అమలు విషయంలో చొరవ చూపకుండా దాటవేసే ప్రయత్నాలు చేస్తున్నాయని అలాంటి ప్రయత్నాల ద్వారా దేశంలో బడుగు బలహీన వర్గాలు అదేవిధంగా దళితులు ఆదివాసీలు గిరిజనులు వారికి సంక్షేమ ఫలాలు అందకుండా పోతున్నాయని ఆయన అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు అనేక రకాల హామీలను ఇచ్చిందని అందులో భాగంగా దళిత బంధు అనే పథకాన్ని 10 లక్షల రూపాయలు ప్రతి అర్హులైన దళిత కుటుంబానికి ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేసిందని అదేవిధంగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ద్వారా ప్రభుత్వం దళిత వాడలను అభివృద్ధి చేయడం అదేవిధంగా దళితుల సంక్షేమానికి పెద్దపీట వేయడం ప్రతి రాష్ట్ర బడ్జెట్లో కొంత ధనాన్ని దళితులకు కేటాయించడం జరుగుతుందని అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ మాట్లాడుతూ ఆ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం నిధులు ఎక్కడ కూడా దళితుల అభివృద్ధికి ఉపయోగపడకుండా దారి మళ్ళించడం కోసం ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రభుత్వాలు ప్రతిసారి నిధులను దారి మళ్ళిస్తున్నాయని తెలియజేశారు కేంద్ర ప్రభుత్వం దళితులకు వారి అభివృద్ధి కోసం వారి సంక్షేమం కోసం నిధులు కేటాయిస్తున్నామని పేపర్లలో చట్టాలలో మాత్రమే ఉందని కానీ వాటి అమలులో ప్రభుత్వం ప్రభుత్వం విఫలమైందని అన్నారు దేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల మీద అనేక రకాలుగా దాడులు జరుగుతున్నాయని అందులో భాగంగానే ఉత్తర ప్రదేశ్ బీహార్ మధ్యప్రదేశ్ గుజరాత్ రాష్ట్రాలలో దళితులు దాడులను ఎదుర్కొంటున్నారని వారిపై హత్యలు మానభంగాలు దోపిడీలు జరుగుతున్న ప్రభుత్వాలు పటిష్టమైన చట్టాలను చేయడంలో విఫలమయ్యాయని అన్నారు దళితుల అభివృద్ధి దేశ అభివృద్ధిగా ప్రతిసారి ప్రభుత్వాలు చెప్తున్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ఫలాలు దళితులకు అట్టడుగు వర్గాలకు అందించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. దళిత హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక ఉద్యమాలకు శ్రీకారం చుట్టవలసిన సమయం ఆసన్నమైందని అందులో దళితుల సంక్షేమంకై ప్రభుత్వాలు తీసుకోవాల్సిన చర్యలకై నిరంతరం ఉద్యమాలలో దళిత హక్కుల పోరాట సమితి ఉండాలని ఆయన తెలియజేశారు. పాఠశాలల్లో ఉపాధి రంగాల్లో ఈ దేశంలో నివసిస్తున్న దళితుల సంఖ్య పెరిగిన కారణంగా ఎస్సీలకు రిజర్వేషన్ శాతాన్ని పెంచవలసిన అవసరం ఉందని దాని వైపు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు సమాలోచన చేసి రిజర్వేషన్ ఫలాలను పూర్తిస్థాయిలో పెంచి వారికి అందేలాగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరుపాక అనిల్ కుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు,తో పాటు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, బోలగాని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, ఏశాల అశోక్, చెక్క వెంకటేష్, ఎండి ఇమ్రాన్, బబ్బురి శ్రీధర్, సిపిఐ మండల కార్యదర్శి కల్లపల్లి మహేందర్, తాళ్లపల్లి లక్ష్మణ్, గోరేటి రాములు, కాశపాక దయాకర్, ఎల్లంకి మహేష్, పెరబోయిన మహేందర్, ఉప్పుల శాంతి కుమార్, పెరబోయిన బంగారు,అరే పుష్ప, మద్దూరి భాగ్య, మునికుంట్ల నరసమ్మ, ఇంజా హేమలత, సుద్దాల సాయికుమార్, చిప్పలపల్లి నవీన్, సూరారం జానీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

రాజాపేట మేజర్ న్యూస్ః మండలంలోని దూది వెంకటాపురం ఉన్నత ప్రాథమిక పాఠశాల విద్యార్ధులకు గురువారం గ్రామానికి చెందిన నక్కీర్త కనకరాజు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుమారు 800 నోట్ పుస్తకాలను విద్యార్ధులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి చమకూర గోపాల్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంపిటిసి ఎర్రోళ్ల స్వరూప బాబు, నాయకులు ఓగల భిక్షపతి, ధర్మారెడ్డి, రాజు, సిద్దులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.